


స్విమ్స్‌లో 'కార్డియాక్ మాస్టర్ హెల్త్' చెకప్ ప్యాకేజి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్విమ్స్ హాస్పిటల్ నందు కార్డియాక్ పేషంట్స్‌కు 'మాస్టర్ హెల్త్ చెకప్ ప్యాకేజీ' విధానం అందుబాటులోకి తెచ్చినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. గుండె జబ్బుల పేషంట్లు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. స్విమ్స్ నందు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వారి ఆధ్వర్యంలో స్విమ్స్ క్లినిక్ నందు ఓ.పి విభాగం ద్వారా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నమోదు చేసుకొని ఈ ప్యాకెజ్ సౌకర్యాన్ని వినియోగిం చుకోవాలని సూచించారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేయదలచుకున్న వారు ఈ నంబర్‌లో 8333997968 సంప్రదించాలని తెలిపారు.

సు'దూరంగా' విద్యాదీవెన



'సంయుక్త' ఖాతా కోసం 'క్యూ'లైన్లలో..

వ్యయప్రయాసలతో సొంత గ్రామాలకు

నాలుగైదు రోజులు తరగతులకు 'ఆబ్సెంట్'

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

తిరుపతి పద్మావతి మహిళాయూనివర్శిటి ఇంజనీరింగ్ విభాగంలో ఇఇఇ చదువుతున్న శిరీషా విద్యాదీవెన కోసం విశాఖపట్నం వెళ్లాల్సి ఉంటుంది. ఎందుకంటే వారి సొంతూరు విశాఖపట్నం. అక్కడే 'జాయింట్' ఖాతా తెరవాల్సి ఉంది. దీంతో రైల్లో వెళ్లాల్సింటే పోను 18 గంటలు, రాను 18 గంటలు, బ్యాంకు పని రెండు మూడు రోజులు. మొత్తం దాదాపు ఐదారు రోజులు తరగతులు మిస్ అవ్వాల్సిందే. ఆబ్సెంట్ పెట్టాల్సిందే.

ఎస్వీయూలో లావణ్య విద్యార్థిదీ అదే పరిస్థితి. సొంతూరు విజయనగరం వెళ్లాల్సి ఉంది. విద్యాదీవెన నాలుగో విడత డబ్బుల కోసం విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇంటర్మీడియట్ తర్వాత ఇంజినీరింగ్ తదితర ఉన్నత విద్యకు సంబంధించిన కోర్సులో చేరిన వారికి విద్యదీవెన పథకం ద్వారా బోధన రుసుమును విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తోంది. వసతిదీవెన పథకం ద్వారా ఏడాదికి రూ 20వేలు చొప్పున జమచేస్తున్నారు. ఈరెండు పథకాలను ఇపుడు పొందాలంటే విద్యార్థులు వారి తల్లులతో కలిసి బ్యాంకుల్లో సంయుక్త ఖాతా తెరవాలనే నిబంధనను ప్రభుత్వం తాజాగా విధించింది. విద్యార్థి, తల్లి సంయుక్త ఖాతాలో మాత్రమే రుసుము జమచేస్తామని ప్రభుత్వం నిబంధన విధించడంతో ఖాతాను తెరవడం కోసం బ్యాంకులవైపు పరుగులు తీస్తున్నారు. దీంతో జిల్లాలో పలు బ్యాంకులు విద్యార్థులు, వారి తల్లులతో కిటకిటలాడుతున్నాయి. కొత్తగా సంయుక్త ఖాతాను తెరిచిన తర్వాత బ్యాంకు పాస్ పుస్తకాన్ని ఆప్‌డేట్ చేయించుకోవడానికి, నవశకం పోర్టల్‌లో కొత్త ఖాతా వివరాల నమోదుకు ఈనెల 24 వరకు గడువు విధించింది. అప్పటిలోగా ఈప్రక్రియ పూర్తి చేసుకున్న వారికి 2023-24 విద్యా సంవత్సరం సంబంధించి నాలుగో విడత విద్యా దీవెనకు సంబంధించిన బోధన రుసుం జమవుతుంది. సంయుక్త ఖాతాలను తెరవడం కోసం పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ఖాతాలను తెరవడానికి అనేక నిబంధనలు విధించారు. ఇప్పటికే విద్యార్థికి ఖాతా ఉంటే అందులో తల్లిపేరునూ చేర్చే వీలు కల్పించినప్పటికి సదరు ఖాతాకు ఇంటర్నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డు సదుపాయాలు ఉండకూడదనే నిబంధన విధించారు. గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద విద్యార్థులకు సంబంధించిన బోధన రుసుములను ఆయా కళశాలలకు ప్రభుత్వమే నేరుగా చెల్లించేది. ఆ తర్వాత తల్లుల ఖాతాల్లో జమ చేస్తుండడంతో బ్యాంకు నుంచి డ్రా చేసి కళాశాలలకు అందజేస్తున్నారు. ఆ విధానం ఇబ్బందికరంగా ఉండడంతో పాత విధానమే మేలంటూ తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

21న సీఎం జగన్ సూళ్లూరుపేటకు రాక

ప్రజాశక్తి - తడ

తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఈనెల 21న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ కేకే బాలాజీ, అధికార యంత్రాంగం, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి, పోలీస్ యంత్రాంగం గురువారం సిఎం సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించేందుకు పర్యటించారు. సూళ్లూరుపేట శ్రీ చెంగాలమ్మ స్థలం, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం, అపాచీ ప్రాంగణం పక్కన ఉన్న స్థలం, టాటా స్టీల్ ప్రాంగణం ఎదురుగా ఉన్న స్థలాలను పరిశీలించారు. సీఎం సభా ప్రాంగణం ఎక్కడ నిర్వహించాలి అనేది త్వరితగతిన తెలియజేస్తామని జెసి బాలాజీ తెలిపారు. అనంతరం జేసి బాలాజీ అధికారులతో కలిసి సూళ్లూరుపేట లోని ప్రభుత్వ కళాశాల నందు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని అధికారులకు జేసీ సూచించారు.



జేసీ బాలాజీతో కలిసి సిఎం సభాస్థలిని పరిశీలిస్తున్న అధికార యంత్రాంగం

రూ.36.11 కోట్లతో తిరుపతిలో నిర్మించనున్న...

కేంద్ర కస్టమ్స్ కార్యాలయానికి భూమిపూజ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన పురోగతి సాధించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తిరుపతిలో నిర్మించనున్న సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ (జీఎస్టీ భవన్) నూతన కార్యాలయ భవనానికి భూమిపూజ గురువారం జరిగింది. తిరుపతి సీజీఎస్టీ కమిషనరేట్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 36.11 కోట్లతో బేస్‌మెంట్, గ్రౌండ్‌ఫ్లోర్‌తో పాటు ఐదుఅంతస్తులతో కూడిన భవనం నిర్మాణం సిపిడబ్లుడి వారి ద్వారా చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. సిబిఐసి చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ సంబంధిత అధికారులతో, సిబిఐసి సభ్యులతో కలిసి భూమిపూజ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తిరుపతి జిల్లాలో ప్రసార భారతి ఎదురుగా నూతన తిరుపతి సీజీఎస్టీ కమిషనరేట్ (జీఎస్టీ భవన్) కార్యాలయ నిర్మాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ వర్చువల్ విధానంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ తిరుపతి చాలా పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రదేశం అని, తిరుపతి సిజిఎస్టీ కమిషనరేట్ (జీఎస్టీ భవన్) కు భూమి పూజ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. తిరుపతి సిజీఎస్టీ కమిషనరేట్ వైజాగ్ జోనల్ చీఫ్ కమిషనరేట్ పరిధిలో ఉందని తెలిపారు. వైజాగ్ జోనల్ చీఫ్ కమిషనర్ వారు జీఎస్టీ వసూళ్లే కాకుండా కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని, రాష్ట్రంలో 975 కిలోమీటర్ల సాగరతీరం ఉందని బంగారం, మాదక ద్రవ్యాల స్మగ్లింగ్ వంటి వాటి నిరోధం వంటివి చేపట్టి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారికి శిక్షలు పడేలా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. తిరుపతి సిజీఎస్టీ కమిషనరేట్ పరిధిలో తిరుపతి, చిత్తూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి, కడప అన్నమయ్య జిల్లాలు ఉన్నాయని, ఇందులో ఎక్కువ శాతం మౌలిక సదుపాయాల పరిశ్రమలు, వివిధ పరిశ్రమల ద్వారా జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన పురోగతి ఉందని తిరుపతి కమిషనరేట్ పని తీరును అభినందించారు. దీని పరిధిలో సుమారు 57,173 జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు ఉన్నారని తెలిపారు. గత సంవత్సరం ఒక్క జీఎస్టీ టాక్స్ కలెక్షన్లలో రూ. 8264 కోట్లగా ఉందని, ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నాటికి రూ.5019 కోట్లను వసూళ్లు చేశారని, గత సంవత్సరాలను గమనిస్తే ఇది మూడు వందల శాతంగా వద్ధి ఉందని తెలిపారు. దీనికి ప్రధానంగా ఇక్కడ ఉన్న ప్యాసింజర్ వాహనాల తయారీ పరిశ్రమలు, ఆటోమోటివ్ బ్యాటరీ పరిశ్రమలు, సిమెంట్ పరిశ్రమలు ప్రధానంగా కాంట్రిబ్యూట్ చేస్తున్నాయని తెలిపారు. శ్రీసిటీ పరిశ్రమల యొక్క కాంట్రిబ్యూషన్ కూడా ఒక ముఖ్య కారణం అని పేర్కొన్నారు. ఈ నూతన భవనం నిర్మితం అయితే ఏడాదికి 63 లక్షల రూపాయలు ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఐసి చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్, జోనల్ సభ్యులు వివేక్ నిరంజన్, ఏడిజి సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ రేంజ్ శిశిర్ భన్సాల్, వైజాగ్ జోన్ చీఫ్ కమిషనర్ సిజిఎస్టీ సంజయ్ పంత్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి తరపున చంద్రయాన్ 3 నమూనా జ్ఞాపికలను వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సిజీఎస్టీ, సిబిఐసి సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు. వాణిజ్య. పరిశ్రమల సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు, శ్రీసిటీ ఎండీ రవి సన్నారెడ్డి పాల్గొన్నారు.



తిరుపతిలో సెంట్రల్‌జీఎస్టీ కమిషనరేట్ కార్యాలయానికి భూమిపూజ

'శ్రీవారి'ప్రసాదాల తయారీలో వివక్ష వద్దు : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



తిరుమల ప్రసాదాల తయారీలో కుల వివక్ష పాటించటం న్యాయం కాదని, తక్షణం టిటిడి విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తిరుమల ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉందని, తిరుమలలోని పోటులో ప్రసాదాల తయారీకి కేవలం వైష్ణవ బ్రాహ్మణులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని టీటీడీ యాజమాన్యం తరపున నోటిఫికేషన్ ఇవ్వడం అభ్యంతరకరమని, తక్షణం దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమతా మూర్తి రామానుజాచార్యుల వారు విశిష్టాద్వైతంతో తిరుమల ఆలయ వ్యవస్థను నడిపారని, కులాలకు అతీతంగా వ్యవహరించిన తీరుకు భిన్నంగా నేడు టిటిడి ఫలానా కులం వారే ప్రసాదాలు తయారుచేయాలని నోటిఫికేషన్ ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. గతంలో ఇఓగా పనిచేసిన ఐవైఆర్ కష్ణారావు ఈ రకమైన నోటిఫికేషన్ విడుదలకు కారకులై ఆ సందర్భంగా తీవ్ర వివాదం వ్యక్తమైన విషయాన్ని గుర్తు చేశారు. తిరిగి ఆ వివాదాన్ని కొనసాగించే ధోరణిలో టిటిడి యాజమాన్యం వ్యవహరించడం అభ్యంతరకరమని అన్నారు. ఐవైఆర్ కష్ణారావు ఇఓగా రాక పూర్వం ప్రసాదాల తయారీలో శైవ, వైష్ణవ ప్రస్తావనలు రాలేదని గుర్తు చేశారు. వైష్ణవ బ్రాహ్మణులు పోటులో ప్రసాదాలు తయారుచేస్తే వాటిని ఇతర బ్రాహ్మణులు పోటు నుంచి బయటకు తరలిస్తారని, ఆలయ గేట్ల నుంచి వాహనాల వరకు బరువైన ప్రసాదాల ట్రేలను దళితులు మోస్తారని తెలిపారు. ప్రసాదాలను మోయటానికి లేని వివక్ష తయారీకి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. టిటిడి యాజమాన్యం ఈ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ తనిఖీ

తిరుపతి టౌన్ : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ బాలాజీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన వున్న గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ను గురువారం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తనిఖీ నిర్వహించారు. మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డిలకు సూచనలు జారీ చేస్తూ నగరంలోని ప్రతి ఇంటి నుండి చెత్త తీసుకునేటప్పుడే తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, నగరంలో ఏర్పాటు చేసిన న్యూ బాలాజీ కాలనీ, వినాయకసాగర్ గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్లకు తరలించాలన్నారు. గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఒక్క వాహనం వేయింగ్ మిషన్, సెన్సార్ ద్వారా ఎంత పరిమాణంలో చెత్త సేకరణ జరుగుతున్నదో తూకం వేయించి రికార్డ్ నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరి సూపర్‌వైజర్ చెంచెయ్య, మేస్త్రీలు పురుషోత్తం, కిరణ్ కుమార్ పాల్గొన్నారు

బ్యాంకు ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ఆల్ ఇండియా బ్యాంక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం టిపి ఏరియాలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ వద్ద ధర్నా జరిగింది. తిరుపతి బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి ధన్వంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకుల్లో సిబ్బంది నియామకాలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ చేసిన ఖాళీలను భర్తీ చేయకపోవడం అన్యాయమని చెప్పారు. బ్యాంకుల్లో సిబ్బంది కొరత కారణంగా మెరుగైన సేవలు అందించలేకపోతున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల్లో ఉద్యోగులు నియామకం వెంటనే చేపట్టాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ నియామకాన్ని వెంటనే ఆపివేయాలని కోరారు. దీనికి నిరసంగా డిసెంబర్ 4 నుంచి 11వ తేదీ వరకు అన్ని బ్యాంకులు వద్ద ఆందోళనలు, ధర్నాలు శాంతియుతంగా చేస్తామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో భాస్కర్, రేష్మ, జనార్ధన్, సుమలత, నిర్మల, నరసింహులు, లక్ష్మీపతి, నందగోపాల్, మహేష్, నవీన్ యోగేష్ బాబు, పవన్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.



పంజాబ్ నేషనల్ బ్యాంక్ వద్ద బ్యాంకు ఉద్యోగుల ధర్నా

రేపు శ్రీ పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం

ఏర్పాట్లను పరిశీలించిన ఈవో, ఎస్‌పి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుచానూరు కార్తీక బ్రహ్మోత్సవాల్లో గురువారం సూర్య, చంద్రప్రభ వాహనాలపై పద్మావతి అమ్మవారు గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. చివరి రోజైన శనివారం జరగనున్న పంచమి తీర్థం ఏర్పాట్లను గురువారం టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ పంచమి తీర్థం నిర్వహణకు అవసరమైన ఇంజినీరింగ్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. తిరుపతి నుండి తిరుచానూరుకు వచ్చే మార్గంలో అయ్యప్ప స్వామి గుడి వద్ద, జడ్పీ హైస్కూల్లో, పూడి రోడ్ వద్ద దాదాపు 25 వేల మంది వేచి ఉండేలా జర్మన్ షెడ్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ భక్తులకు షెడ్లలో అన్నప్రసాదము, కాఫీ, పాలు, అల్పాహారము, తాగునీరు అందిస్తామన్నారు. మహిళలకు పురుషులకు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పద్మపుష్కరిణిలో మధ్యాహ్నం 12 గంటలకు చక్రస్నానం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్టు చెప్పారు. షెడ్లలో వేచి ఉన్న భక్తులను చక్రస్నానంకు గంట ముందుగా పుష్కరిణిలోకి అనుమతిస్తామన్నారు. అంతకుముందు ఈవో, జిల్లా ఎస్పీలు అయ్యప్ప స్వామి గుడి వద్ద, జడ్పీ హైస్కూల్లో, పూడి మార్గంలో ఏర్పాటు చేసిన జర్మన్ షెడ్లు, పద్మ పుష్కరిణి, క్యూ లైన్లు, బారికేడ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.



ఆకట్టుకున్న కళా బృందాల ప్రదర్శన

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజైన గురువారం ఉదయం సూర్యప్రభ వాహన సేవలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాబృందాలు అద్భుత ప్రదర్శనలిచ్చాయి. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 11 కళాబృందాలలోని కళాకారులు సంగీత నత్య ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు. రాజమండ్రికి చెందిన 35 మంది కళాకారులు సూర్య కుటుంబంలో ఛాయాదేవి, సంగ్యా దేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి, ఏడు గుర్రాలు, రథసారథి , ప్రొద్దు తిరుగుడు పువ్వులు తదితర సెట్టింగ్ తో చేసిన సూర్య టిల్లానా డాన్స్ భక్తులను పరవశింపజేసింది. గుంటూరుకు చెందిన 25 మంది యువతులు అన్నమయ్య సంకీర్తనలకు కూచిపూడి నాట్యం, తిరుపతి ఎస్వీ సంగీత నత్య కళాశాలకు చెందిన 15 మంది చిన్నారుల భరతనాట్యం అలరించింది. తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని శంకర నాట్య విద్యాలయకు చెందిన 18 మంది కళాకారులు కష్ణ ఫోక్ డాన్స్, కుంభకోణంకు చెందిన 25 మంది కళాకారుల అష్టలక్ష్మి సెట్టింగ్, రాధాకృష్ణులతో వైలాట్యం నత్యం నయనానందకరంగా సాగింది. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని ఫైన్ ఆర్ట్స్ కల్చరల్ అకాడమీకి చెందిన 21 మంది మహిళలు బోనం కోలాటం, పశ్చిమగోదావరి జిల్లా అత్తిలికి చెందిన శ్రీ షణ్ముఖ శివ మాధవ కోలాట భజన మండలిలోని 34 మంది కళాకారుల కోలాటం, వివిధ దేవత మూర్తుల వేషధారణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

అమ్మవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు జడ్జిలు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని గురువారం రాత్రి సుప్రీంకోర్టు జడ్జిలు జస్టిస్ అరవిందకుమార్, విశ్వనాథ్, హైకోర్టు జస్టిస్ వెంకటరమణలు దర్శించుకున్నారు. వీరికి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి : సిఇఒ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఎస్.ఎస్.ఆర్ -2024 మేరకు ముసాయిదా ఓటర్లజాబితా ప్రచురణ నాటికి పెండింగ్ లో వున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సూచించారు. గురువారం ఉదయం అమరావతి సి ఓ ఓ కార్యాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి, ఆర్ ఓ లు పాల్గొన్నారు. సి ఇ ఓ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ -2024 మేరకు ముసాయిదా ప్రకటన చేపట్టామని, పెండింగ్ లో వున్న దరఖాస్తులు పూర్తి స్థాయిలో క్షేత్ర పరిశీలన చేపట్టి త్వరగా పరిష్కారం చూపాలని, దరఖాస్తులు అంది 30 రోజుల పైబడి ఉన్నవాటికి ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని, ఇ ఆర్ ఓ నెట్ నందు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, ప్రతి నియోజకవర్గానికి నోడల్ అధికారిని నియమించి రోజువారి అప్ డేట్ వివరాలు సేకరించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ వివరిస్తూ జంక్, జీరో డోర్ నెంబర్ల విషయంలో 6882 గా ఉన్నవాటిని పరిశీలించి 193 మాత్రం ఇంకనూ పెండింగ్ లో వున్నాయని , మార్పులు , చేర్పులు , తొలగింపులు వంటివి ఎప్పటికప్పుడు పరిశీలించి అప్ డేట్ చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ పెంచల కిషోర్ , తిరుపతి, గూడూరు ఆర్ డి ఓ లు నిషాంత్ రెడ్డి, కిరణ్ కుమార్ , కార్పొరేషన్ డి సి చంద్రమౌళీశ్వర రెడ్డి , డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఎన్నికల సెక్షన్ తహశీల్దార్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందాం


ప్రజాశక్తి -తొట్టంబేడు

పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందామని పలువురు పాత్రికేయులు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలను కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా సీనియర్ పాత్రికేయులను దుశ్శాలువలతో సన్మానించారు. పత్రికలు పేద ప్రజల గొంతుక కావాలన్నారు. అలాంటపుడే సమాజంలో అణగారిన వర్గాలకు జరుగుతున్న అన్యాయం ఎదుర్కోవచ్చన్నారు. ప్రతి పాత్రికేయుడు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. అయితే నేడు పత్రికలు వ్యాపార వస్తువుగా మారి పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాల తీరుతో పాత్రికేయుల విలువలు మంట కలుస్తున్నాయన్నారు. ఇటీవల కాలంలో పరిశోధనాత్మక, మానవీయ కథనాల సంఖ్య గణనీయంగా తగ్గాయన్నారు. ఇలాంటి కథనాలు తగ్గి పోవడం వలన పాత్రికేయులు విలువ తగ్గడమే కాకుండా... సమాజానికి కూడా అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వలిపి శ్రీరాములు, వీసీ వెంకటయ్య, మెహర్ కుమార్, నత్తం హరిబాబు, దామా విజయకుమార్, జయశ్యామ్, ధనశేఖర్ పాల్గొన్నారు.



'ఆనం' ఆరోపణలపై... 'ఎవి ధర్మారెడ్డి' ఖండన

ప్రజాశక్తి - తిరుమల



టిడిపి నాయకుడు ఆనం వెంకట రమణారెడ్డి చేసిన వ్యాఖ్యలను టిటిడి ఈవో ఏ.వి.ధర్మారెడ్డి ఖండించారు.. నిజాయితీ అధికారులపై ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపణలు చేయడం మంచి సాంప్రదాయం కాదన్నారు.. గురువారం టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డిపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టిటిడి ఈవోకౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా టిటిడి ఈవో ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఆనం వెంకటరమణారెడ్డి అనే వ్యక్తి తనపై చేసిన ఆరోపణలో వాస్తవం లేదన్నారు. తనపై చాలా వైల్డ్ అలిగేషన్స్ చేయడమే కాకుండా పబ్లిక్ లో తన పరపతిని దెబ్బతీసేందుకు ఆనం ప్రెస్ మీట్ పెట్టారని, ఇండియన్ డిఫెన్స్ అకాడమీకి చెందిన వ్యక్తికి టీటీడీ ఈవోగా గానీ, జేఈవోగా గానీ పని చేసే అర్హత లేదని ఆనం ఆరోపణ చేసినట్లు తెలిపారు.. సెక్షన్ 107 ఆఫ్ ద ఎండోమెంట్ ఆక్ట్ ప్రకారం టిటిడి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పని చేసే అర్హత తనకు ఉందని, దేవదాయ శాఖ చట్టం మేరకు టీటీడీ ఈవోగా నియమితుల అవ్వాలంటే జిల్లా కలెక్టర్ లేదా సమాన హోదాలో పని చేసి ఉండాలని ఆయన తెలిపారు.. 1991 బ్యాచ్ కి చెందిన తాను ప్రిన్సిపల్ సెక్రెటరీ హోదా కంటే ఎక్కువ హోదాలో ఉన్న పోస్టులు బాధ్యతలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.. టిటిడి ఈవోగా నాకు అర్హత లేదని తిరుపతికి చెందిన ఓ వ్యక్తి హైకోర్టుకి వెళ్తే, హైకోర్టు పరిశీలించి తన నియామకంపై హైకోర్టులో దాఖలు చేసిన పిల్‌ను హైకోర్టు కొట్టేసిందన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

తిరుపతి టౌన్ : నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఉపయోగకరమైన అభివద్ధి పనులను చేసేందుకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో వివిధ రకాల నిధులతో చేపట్టిన అభివద్ధి పనుల పురోగతిపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో ఏ ఏ వార్డు ల్లో అభివద్ధి పనులు ఈ మేరకు జరిగాయనే విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంజినీరింగ్ అధికారులు వివరించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి. ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, రవీంద్రా రెడ్డి, నరేంద్ర, రాజు, శ్రావణి ఉన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోట: ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జాబ్ మేళాను నిరుద్యోగలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఈ నెల 20వ తేదీన జాబ్‌మేళా జరగనున్నట్లు పేర్కొన్నారు. బహుళ జాతీయ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని విద్యార్హత సర్టిఫికేట్‌లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 8143576866, 8247806464, 8919925219 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

బత్తయ్య వినోద్ మృతికి నివాళి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తిరూరల్: మండలంలోని కాపుగున్నేరి పంచాయతీ ఇసుకగుంటకు చెందిన బత్తయ్య కుమారుడు వినోద్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నేత బొల్లినేని జగన్నాథంనాయుడు గురువారం వినోద్ మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



'జగనన్న గోరుముద్ద' పరిశీలన

ప్రజాశక్తి-కోట: జగనన్న గోరుముద్ద నిర్వహణ, లోపాలపై ఎంఈవో మస్తానయ్య గురువారం పలు పాఠశాలల్లో పరిశీలించారు. మండలంలోని పెద్దపట్టపుపాళ్యం, వావిళ్లదొరువు ప్రాథమిక పాఠశాలలో ఆయన విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఆయన మట్లాడుతూ జగనన్న గోరుముద్ద కార్యక్రమానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలోని పలు రికార్డులు పరిశీలించారు.

కో ఆప్షన్ సభ్యుడికి సత్కారం




ప్రజాశక్తి-రేణిగుంట: మండల కో ఆప్షన్ సభ్యుడిగా రైల్వే విశ్రాంత ఉద్యోగి, వైసిపి నాయకుడు అస్లాం సాహెబ్‌ను గురువారం ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్కరించారు. అస్లాం సాహెబ్ గురువారం మండల కో ఆప్షన్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు మహమ్మద్ రసూల్, షబ్బీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షుడికి పురస్కారం

ప్రజాశక్తి-ఏర్పేడు: కరకంబాడి హైస్కూల్‌లో జరిగిన యువతేజం ట్రస్ట్ 6వ వార్షికోత్సవం సందర్భంగా యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ కలాం జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మునిశేఖర్ మాట్లాడుతూ గిరిజన తండాలలో చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను గుర్తించి పురస్కారం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

పద్మావతి అమ్మవారి వేషధారణలో సర్పంచ్



ప్రజాశక్తి-ఏర్పేడు: తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం రాత్రి జరిగిన గరుడ సేవలో ఏర్పేడు మండలం ఎం.డి పుత్తూరు గ్రామ సర్పంచ్ మోహన ప్రియ శ్రీ పద్మావతి అమ్మవారి వేషధారణలో అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

జూవిమని కండ్రిగకు మౌలిక సదుపాయాలు



ప్రజాశక్తి-తిరుపతిసిటీ: టీవీఎస్ మోటర్ కంపెనీ, సుందరం-క్లేటన్ లిమిటెడ్ సామాజిక విభాగం, శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ సమగ్ర గ్రామాభివృద్ధిలో భాగంగా తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని జూవిమని కండ్రిగలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. గ్రామంలో కల్వర్టులు, ఆర్‌వో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేశారు. గురువారం వీటిని ఆర్‌డివో కిరణ్‌కుమార్, డిఎస్పి సూర్యనారాయణరెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు.

నర్సరీ స్కూల్‌లో బాలల దినోత్సవం

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూ అనుబంధంగా నడుస్తున్న నర్సరీ స్కూల్‌లో గురువారం బాలల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ విసి రాజారెడ్డి హాజరైయ్యారు.

అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-ఏర్పేడు: మండలంలోని చిందేపల్లిలో నూతనంగా నిర్మించిన అంకాలమ్మ ఆలయంలో గురువారం విగ్రహప్రతిష్ట, కుంభాభిషేక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి టిడిపి నేత బొల్లినేని జగన్నాథంనాయుడు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

వంగవీటి రాధాను కలిసిన బుల్లెట్



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రముఖ కాపు నేత వంగవీటి రాధాకృష్ణను శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు సభ్యులు బుల్లెట్ జయశ్యామ్‌రాయల్ గురువారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాధాను ఘనంగా సత్కరించి ముక్కంటి తీర్థప్రసాదాలు అందజేశారు. కాపుల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని బుల్లెట్ జయశ్యామ్ తెలిపారు.

కెరీర్ డెవలప్మెంట్‌పై అవగాహన సదస్సు



ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతి ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలలో ఎస్వీయూలోని మహిళా అధ్యయన కేంద్రం, విస్తరణ కేంద్రం, బిసిడిఈ ఆధ్వర్యంలో ఆచార్య సుధారాణి విద్యార్థులకు కెరీర్ డెవలప్మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితిల్లో విద్యార్థులు చదువుతో పాటు స్కిల్ డెవలప్మెంట్‌ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రజని, శ్రీనివాసులు, డాక్టర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన



ప్రజాశక్తి- రేణిగుంట: మండలంలోని కరకంబాడి పంచాయతీలో ఉన్న అమర హాస్పిటల్‌లో గురువారం మధుమేహంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మధుమేహం వాధి లక్షణాలు, పాటించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వరుణ్, డాక్టర్ హర్షితరెడ్డి పాల్గొన్నారు.

విజ్ఞాన భాండాగారం భారతీయ జ్ఞానం : జేఎన్‌యు విసి



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయాన్ని ఢిల్లీకి చెందిన జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య శాంతిశ్రీ గురువారం సందర్శించారు. యూనివర్సిటీ పరిపాలన భవనంలో ఆచార్య రాణీసదాశివమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణని ఆదర్శంగా తీసుకొని విద్యావ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎస్వీయూ సెనేట్ హాల్‌లో ఏబిఆర్ఎస్ఎం, వాయిస్ ఆఫ్ తిరుపతి అకడమిషియన్స్ ఆధ్వర్యంలో "ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ భారత్ యాస్ విశ్వగురు" అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక సంఘం సంయుక్త కార్యనిర్వాహణాధికారి లక్ష్మణ్, ఎస్వీ యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఆచార్య రామిరెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.వీ రాధేశ్యామ్, పిఆర్‌ఓ డాక్టర్ బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గూడూరుటౌన్: క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు బహుమతులు అందజేశారు. అగ్గయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పేరిట రెండు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. విజేతలకు గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. తన పేరిట క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అభినందించారు. గూడూరులో స్కేటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, సుమన్‌రెడ్డి, దీపు, హర్ష, రమణయ్య, తేజ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-గూడూరుటౌన్: పట్టనంలో నిర్మింస్తున్న ప్రాంతీయ ఆసుపత్రిని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు గురువారం పరిశీలించారు. అత్యాధునిక ప్రమాణాలతో ఆసుపత్రికి ఏర్పాటవుతోందని ఆయన అన్నారు. భవన నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్లకు పలు సూచనలిచ్చారు. ఆసుపత్రిని వీలైనంత తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యులు, నాయకులు ఉన్నారు.

వెంకటగిరిని అభివృద్ధి చేసింది నేదురుమల్లి కుటుంబమే

- వైసిపి నాయకులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న హరికృష్ణ

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసింది నేదురుమల్లి కుటుంబమేనని వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్టే హరికృష్ణ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వెంకటగిరిని పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అభివృద్ధి చేసిన ఘనత ఆ కుటుంబానికే దక్కుతుందన్నారు. సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌ను నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ రూ.97కోట్లతో ఏర్పాటు చేశారన్నారు. జనార్దన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 9వ బెటాలియన్, గురుకుల పాఠశాల, ఎపి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ తీసుకొచ్చారన్నారు. ఇవన్నీ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే పనులేనన్నారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నేదురుమల్లి కుటుంబాన్ని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే రామకృష్ణకు లేదన్నారు. సమావేశంలో నాయకులు శంకర్‌రెడ్డి, బాలయ్య, కోటేశ్వరరావు ఉన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం : ఎమ్మెల్యే ఆదిమూలం



ప్రజాశక్తి-పిచ్చాటూరు: పిచ్చాటూరు బైపాస్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు చలపతిరాజు, భాస్కర్‌నాయుడు, రమేష్‌రాజు, సుబ్రమణ్యం, తొప్పయ్య, మోహన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కెవిబి పురం: మండల కేంద్రంలో గురువారం ఎంపిపి మునిలక్ష్మి ఆధ్వర్యంలో 'జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య, నాయకులు నందకుమార్, సర్పంచ్ గిరి, ఎంపిటిసి అయ్యప్పరెడ్డి, హరిబాబు, జాకీర్, బుర్ర మాధవి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వెంకటగిరిరూరల్: మండలంలోని పెట్లూరు గ్రామంలో 'జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సక్కుబాయమ్మ, నాయకులు శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, గురుప్రసాద్, ఎంపిడివో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజాశక్తి-ఏర్పేడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల అమలును గురువారం పాపానాయుడుపేటలో సిసిఎస్ బృందం పరిశీలించింది. సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ ఉద్యోగులు అంజూ తన్వార్, అనీషా జైన్, దివ్యాన్షి త్రిపాఠి, సునీల్ కుమార్, మీనా, ప్రియాంక మీనా, అరవింద్ కుమార్ కర్వా బృందం పర్యటించింది. సచివాలయ సిబ్బందితో సమావేశమై వివిధ సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆధార్ సిఎస్‌సి, భూ సర్వే, మహిళా సంరక్షణ, దిశయాప్, బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై ఆరాదీశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పనితీరును పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలు, నాడు-నేడు పనులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఎల్‌పివో ప్రభురెడ్డి, జూనియర్ ఫ్యాకల్టీ సిహెచ్ బాల వసుధర్, ఎంపిడివో గిడ్డయ్య, సర్పంచ్ లలిత, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, నాయకులు కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కోట: మెడిసిన్ సీటు సాధిం చిన విద్యార్థికి శ్రీ షిరిడీ అక్షయ సేవ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని అందజేశారు. మండలంలోని మనుబో లుకు చెందిన విద్యార్థిని కావ్య మెడిసిన్‌లో సీటు సాధించింది. దీంతో సేవా సమితి నిర్వాహకులు అల్లం రమణ య్య గురువారం కావ్యకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అల్లం రమణయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఉండి చదువుల్లో ఉన్న తంగా రానిస్తున్న విద్యార్థినిని అభినం దించారు. కార్యక్రమంలో సుబ్బయ్య, కోటేశ్వర్‌రెడ్డి, బాబు రావు, సాయి ఉన్నారు.

రక్తదానంపై అవగాహన

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.రాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాకి అతిథిగా డాక్టర్ వేణు గోపాల్ విచ్చేశారు.

'ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుందాం'

- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్



గూడూరులో

ప్రజాశక్తి-గూడూరు రూరల్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలో టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుందామని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం పట్టన సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఇరుపార్టీల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు పలు అంశాలపై చర్చించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ బూతులకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇరుపార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, కిరణ్‌కుమార్, చెంచురామయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, శివకుమార్, భాస్కర్ రెడ్డి, సాయి, లీలావతి, పిల్లెల శ్రీనివాసులు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వెంకటగిరిరూరల్: టిడిపి, జనసేన నాయకులు గురువారం వెంకటగిరి టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికలల్లో ఉమ్మడి కార్యచరణపై సమీక్ష జరిపారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధాలపై ప్రజల్లో తీసుకెళ్లడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, గంగాధరం, రాజేశ్వరరావు, సుధాకర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సమన్వయంతో పని చేస్తూ వైసిపి ప్రభుత్వాన్ని ఓడిద్దామని టిడిపి, జనసేన నాయకులు అన్నారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఉమ్మడి సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, టిడిపి శ్రీకాళహస్తి ఇంచార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి, జనసేన శ్రీకాళహస్తి ఇంచార్జ్ కోట వినూత పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో ఇరుపార్టీల విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు.



శ్రీకాళహస్తిలో

కుష్ఠు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో గురువారం కుష్టువ్యాధి పట్ల అవగాహన కల్పించారు. డాక్టర్ మాట్లాడుతూ మైకాబాక్టీరిమ్ లాప్రే అనే సూక్ష్మక్రిమి ద్వారా ఒకరినుండి ఒకరికి వ్యాపిస్తుందన్నారు. స్పర్శ, నొప్పి, దురద లేని రాగి, బంగారు వర్ణం మచ్చలు శరీరంలో ఉంటే నిర్లక్ష్యం వహించకుండా పరీక్షించుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఉచితంగా 6 నెలలు పాటు చికిత్స అందిస్తుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం రత్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో లెప్రసీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మునిసుబ్రమణ్యంరెడ్డి, సిహెచ్‌ఓ లలిత, సిబ్బంది సుబ్రహ్మణ్యం, మంజుల, ఉషారాణి, నాగభూషణం పాల్గొన్నారు.

'నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టిడిపి అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఆ పార్టీ శ్రీకాళహస్తి ఇంచార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం పట్టనంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-కోట: మండలంలోని నెల్లూరుపల్లిలో టిడిపి నాయకులు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మిని మ్యానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, సురేంద్రబాబు, రమణయ్య, శ్రీనివాసులు, ఆనంద్, హరికృష్ణ పాల్గొన్నారు.

శ్రీసిటీలో జపాన్ రాయబార బృందం



ప్రజాశక్తి - వరదయ్యపాళెం: భారత్‌లోని జపాన్ రాయబార కార్యాలయ ఆర్థిక మంత్రి క్యోకో హొకుగో నేతత్వంలోని నలుగురు రాయబార కార్యాలయ ఉన్నతాధికారుల బందం గురువారం శ్రీసిటీని సందర్శించింది. ఆర్థిక మంత్రితో పాటు ఎంబసీ ప్రథమ కార్యదర్శులు మసాహిరో కవాకమి, జునిచిరో సుజుకి, చెన్నైలోని జపాన్ కాన్సులేట్ అధికారి నవోకో యుజావా ఈ పర్యటనలో పాల్గొన్నారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) వారికి సాదర స్వాగతం పలకగా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ వారికి శ్రీసిటీ ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. శ్రీసిటీ వ్యాపార సామర్థ్యం, పరిశ్రమ అనుకూల వాతావరణం పట్ల క్యోకో హొకుగో సంతప్తి వ్యక్తం చేశారు. శ్రీసిటీ వ్యాపార సామర్థ్యాన్ని జపనీస్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి పరిచయం చేసి, ఇక్కడ మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు సిఫార్సు చేస్తామన్నారు. జపాన్ రాయబార కార్యాలయ ఆర్థిక మంత్రి నేతత్వంలోని అధికారుల బందం శ్రీసిటీ సందర్శన పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో సంతోషం వ్యక్తం చేశారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి-తిరుపతిసిటీ: భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం తిరుపతిలో చోటుచేసుకుంది. అలిపిరి పోలీసులు సమాచారం మేరకు.. తిరుపతి మధురానగర్‌కు చెందిన గిరిబాబు(27) వడమాలపేట మండలం అప్పలాయగుంటకు చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. మొదట్లో వీరు కాపురం సాఫీగానే సాగింది. గిరిబాబు తాగుడుకు బానిస కావడంతో భార్యాభర్తలు ఇరువురి మధ్య గొడవలు చోటు చేసుకున్నాయి. దీంతో మృతుడి భార్య అలిగి పుట్టింటికి వెళ్ళిపోయింది. కాపురానికి రమ్మని భర్త చాలా సార్లు అడిగాడు. అందుకు నిరాకరించింది. గురువారం భార్యకి వీడియో కాల్ చేసి గిరిబాబు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాక్సర్స్‌కి పతకాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: మూడు రోజుల పాటు విశాఖపట్నం పోర్టు స్టేడియంలో 7వ ఎలైట్ బాక్సింగ్ స్టేట్ చాంపియన్షిప్ నిర్వహించారు. ఈ పోటీలలో తిరుపతికి చెందిన శోభ 52 కేజీల విభాగములో సిల్వర్ మెడల్ సాధించింది. అలాగే 52 నుండి 54 కేజీల విభాగంలో పి.బేబీకా బ్రాంజ్ మెడల్ సాధించింది. బాలికల 63-66 కేజీల విభాగంలో ఎస్.సుప్రియ కాంస్య పతకం సాధించింది. ఉమెన్స్ విభాగం 57-60 కేజీల బాలుర విభాగం నందు పి బాలాజీ కాంస్య పతకం సాధించారు. ఈ టీం కోచ్‌గా కైలాష్ బాధ్యతలు నిర్వహించారు. తిరుపతి జిల్లా విభజన తర్వాత మొట్టమొదటిసారిగా తిరుపతి జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెళ్లిన బాక్సింగ్ క్రీడాకారులు నాలుగు పతకాలు జిల్లాకి సాధించడం పట్ల తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై. ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బాక్సింగ్ కి మరింత ప్రాధాన్యత పెరుగుతుందని అలాగే భవిష్యత్తులో బాక్సింగ్ క్రీడాకారులు మరిన్ని ఎతకాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.